క్లుప్తంగా

మృతురాలి కుటుంబానికి పరామర్శ



కరుణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దామోదర్‌రెడ్డి

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని 3వ వార్డుకు చెందిన వేములపల్లి కరుణ ఇటీవల మృత చెందింది. గురువారం ఆమె కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కరుణ చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, దామిడి రమేష్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తుంగతుర్తి : మండల కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు గాను విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఉమారాణి గురువారం తెలిపారు. 5వ తరగతిలో 80సీట్లు, 6, 7, తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లకు, అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో అడ్మిషన్ల కొరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన విద్యార్థులు ఫిబ్రవరి 6వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 7995057967, 9000515462ను సంప్రదించాలన్నారు.

పీఏసీఎస్ చైర్మన్‌కు సన్మానం



పీఏసీఎస్ చైర్మన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నూతనకల్ : మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్‌గా ఎన్నికైన నాగం జయసుధసుధాకర్‌రెడ్డిని గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ భారీ గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం కృష్ణారెడ్డి, బొల్కా సైదులుగౌడ్, జటంగి గణేష్, ఇరుగు కిరణ్, కొరివి గంగయ్య, బంటు బద్రి, మరికంటి అశోక్, బొల్లెద్దు నాగయ్య, వేల్పుగొండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీ పరిధిలోని 5, 6వార్డుల్లో సీసీరోడ్లు, డ్రెయినేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్‌కు కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేదని, రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని, సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వంగాల డానియల్, సీహెచ్.సుధాకర్, ప్రవీణ్, శ్రీను, ప్రకాష్, పరశురామ్, దేవయ్య, సాయి, ఎల్లయ్య, వెంకటయ్య, సామేల్, విజయరావు, సైదులు, వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

తుంగతుర్తి : మండల కేంద్రానికి శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ రానున్నట్లు తహసీల్దార్ యాదగిరిరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నేడు తుంగతుర్తిలోని తహసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబాకర్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈనెల 20, 21తేదీల్లో స్పెషల్ క్యాంపియన్ డేస్ ఉన్నందున నూతన ఓటరుగా సవరణ కొరకు తమతమ పోలింగ్ కేంద్రాల్లోని బీఎల్‌ఓల వద్ద దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆయన వెంట డీటీ హరిశ్చంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నాగారం : ఉమ్మడి నల్లగొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటుకు అర్హులైన పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న వారు కూడా మళ్లీ కొత్తగా ఓటు హక్కుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఓటు హక్కును నమోదు చేసుకునే పట్టభద్రులు డిగ్రీ మెమో, ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఓటరు గుర్తింపుకార్డు, పాస్‌ఫొటో, ఆధార్‌కార్డు పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టభద్రులు 01-11-2002లోపు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, ఫిబ్రవరి 6వతేదీలోపు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- అనువైన స్థలాల్లో ఏర్పాటు చేయని అధికారులు
- కొన్ని చోట్ల పాఠశాలల ఆవరణల్లోనే..
- బోర్డులు ఏర్పాటు చేసి వదిలేసిన యంత్రాంగం



సేవాలాల్ తండాలో పాఠశాలలో ఏర్పాటు చేసిన క్రీడాప్రాంగణం



చివ్వెంలలో పిచ్చిమొక్కలతో నిండిన క్రీడా ప్రాంగణం

చివ్వెంల(సూర్యాపేట) : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు, యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కాని అవి ఇప్పుడు నిరుపయోగంగా మారాయి. మండల వ్యాప్తంగా ఆయా చోట్ల పేరుకు మాత్రమే ఏర్పాటు చేశారని, ఆ స్థలాలు క్రీడలకు అనువుగా లేవని నిధులు వృథా చేశారని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదే విధంగా పలు చోట్ల అధికారులు స్థల సేకరణ సరిగా చేయకుండా తూతూమంత్రంగా పాఠశాల ఆవరణల్లోనే క్రీడా ప్రాంగణాల బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. సాధారణంగా గ్రామాల్లో కొత్తగా స్థలాల పరిశీలన చేసి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి క్రీడల కోసం అవసరమైన సౌకర్యాలు కల్పించాలి. అందుకోసం ఉపాధిహామీ నిధులను వినియోగించుకోవాల్సి ఉంటుంది. ఒకొక్క గ్రామంలో రూ.లక్ష నుంచి రూ.2లక్షల వరకు అవసరాన్ని బట్టి నిధులను ఉపయోగించి క్రీడాప్రాంగాణాలు ఏర్పాటు చేయాలి. కాని ప్రాంగణాల ఏర్పాటు ఆగమేఘాల మీద పూర్తి చేయాలన్న ఉన్నతాధికారుల వత్తిళ్లతో సర్పంచ్‌లు ఈజీఎస్ నిధులతో పనుల చేపట్టారు. అయితే ఇప్పటికీ కొన్ని చోట్ల చేపట్టిన పనులకు బిల్లులు రాలేదని పలువురు వాపోతున్నారు.

పాఠశాలల్లోనే బోర్డులు ఏర్పాటు..

మండలంలో 31గ్రామపంచాయతీల్లో ప్రతి గ్రామంలో అర ఎకరం స్థలంలో నూతనంగా క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయాలని నిబంధన ఉంది. కాని పలు గ్రామాల్లో క్రీడాస్థలాలు ఉన్న పాఠశాలల్లో బోర్డులు ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. అనేక గ్రామాల్లో స్థలాల సమస్య తలెత్తడంతో అధికారులు అనుకూలమైన స్థలాలను ఎంపిక చేసి ప్రారంభించారు. కాని అందులో సరైన వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు, యువకులు అటువైపు కన్నెత్తికూడా చూడడకపోవడంతో నిరుపయోగంగా మారాయి. పలు ప్రాంగణాల్లో చదును కూడా చేయలేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి, అందులో సరైన సదుపాయాలు కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని ఆయా గ్రామాల విద్యార్థులు, యువకులు కోరుతున్నారు.

ప్రత్యేక స్థలాల్లో ఏర్పాటు చేయాలి

ప్రభుత్వం విద్యార్థులు, యువత కోసం గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు ప్రత్యేక స్థలాల్లో ఏర్పాటు చేయాలి. కాని కొన్ని చోట్ల పాఠశాల ఆవరణలోను ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. దీంతో యువతకు, విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయింది.

– వీరబోయిన సైదులు, వట్టిఖమ్మంపహాడ్

స్థలాల సమస్యపై ఉన్నతాధికారులకు తెలిపాం



గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారిచేయడంతో ఆయా గ్రామాల్లో స్థలాలు సేకరించి పనులు చేయించాం. స్థలాలు లేని గ్రామాల్లో పాఠశాలల్లో సరిపడా నిధులు ఉపయోగించి ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. కొన్ని చోట్ల ఉన్న సమస్యలు, బిల్లులు రాని విషయం ఉన్నతాధికాల దృష్టికి తీసుకువెళ్లాము.

– ఎల్.లక్ష్మి, ఎంపీడీఓ, చివ్వెంల

హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం వివక్ష



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

భానుపురి (సూర్యాపేట) : రాష్ట్ర పునర్విభజన చట్టం 2014లో ఆనాటి కేంద్ర ప్రభుత్వం రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఇచ్చిన హామీల అమలులో వివక్ష చూపిస్తుందని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు గట్ల రమాశంకర్ అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఈనెల 21న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయకుండా ప్రతి సందర్భంలోనూ తెలంగాణ ఏర్పాటుపై విద్వేషాన్ని వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకపోవడం, నదిజలాలపై తెచ్చిన గెజిట్‌తో తెలంగాణ ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. విభజన హామీల సాధన ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు ఈనెల 21న సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైతు జన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు పసుకోటి సూర్యనారాయణ, జన సమితి జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్, యాకూబ్‌రెడ్డి, నరేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



క్యాలెండర్, డైరీని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ రవి, ఉపాధ్యాయులు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ టీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను మండల విద్యాధికారి నకిరేకంటి రవి, మండల నోడల్ అధికారి వస్రాం గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సందాల్య వినోద్, నల్లా శ్రీనివాసు మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టిపెట్టి, బదిలీలు, ప్రమోషన్స్ చేపట్టాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని, పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అల్లాడి సత్యనారాయణగౌడ్, అసనబాద చంద్రశేఖర్, మామిడి వెంకటయ్య, శ్రీపాద ఉపేందర్, సంద సైదిరెడ్డి, గునగంటి శ్రీనివాస్, జమాల్ షరీఫ్, వెంకటేశ్వర్లు, నాగయ్య, మహబూబ్ అలీ, కృష్ణప్రసాద్, కృష్ణయ్య, శ్రీకాంత్, భార్గవ్, రమేష్, విజయ్, నగేష్, సునీతాదేవి, ధనలక్ష్మి, విజయ, కరుణశ్రీ, రఫీయా బేగం, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లు సకాలంలో ఇవ్వాలి



కళ్లకు గంతలు కట్టుకుని మాట్లాడుతున్న గిద్దె రాజేష్

చివ్వెంల(సూర్యాపేట) : ఆసరా పింఛన్లు సకాలంలో పంపిణీ చేయాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చివ్వెంల మండల పరిధిలోని గుంపుల గ్రామంలో విలేకరుల సమావేశంలో కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. జనవరి నెల ముగియ వస్తున్నా ఇంతవరకూ డిసెంబర్ నెల పింఛన్ ఇవ్వక పోవడంతో వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పింఛన్ ఇవ్వాలని లేకుంటే అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో ప్రతి నెలా ఒకటోతేదీ నుంచి ఆరవ తేదీ లోపు పింఛన్ ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

వెంకన్న మృతి బీఆర్‌ఎస్ పార్టీకి తీరనిలోటు



ఆత్మకూర్ (ఎస్) : వెంకన్న మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : అల్లి వెంకన్న మృతి బీఆర్‌ఎస్ పార్టీకి తీరనిలోటని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దాచారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు అల్లి వెంకన్న ఇటీవల శబరిమల అయ్యప్ప దర్శనార్థం వెళ్లగా ఈనెల 16న గుండెపోటుతో అక్కడే మృతి చెందాడు. గురువారం స్వగ్రామానికి తీసుకురాగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకన్న కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటారని హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు, జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, వైస్‌చైర్మన్ బొల్లె జానయ్య, మర్ల చంద్రారెడ్డి, ముద్దం కృష్ణారెడ్డి, బత్తుల ప్రసాద్, సానబోయిన సుధాకర్, సుందర్ ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని వట్టిఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రౌతు రాఘవరావు నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. అదే విధంగా మండల పరిధిలోని అక్కలదేవిగూడెం గ్రామానికి చెందిన పుట్ట సైదులు రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. దీంతో మృతుల కుటుంబాలను గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ దస్తగిరి, పబ్బు సైదులు, రావిచెట్టు సత్యం తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని ధర్మభిక్షం భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్ గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను గీత పనివారల సంఘం క్యాలెండర్ ప్రతిబింబిస్తుందన్నారు. ధర్మభిక్షం గీత కార్మికులతో పాటు, పేద బడుగు బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాల ఏర్పాటుకు కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రేగట్టి లింగయ్య, సీనియర్ నాయకులు దోరపల్లి శంకర్, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు దంతాల రాంబాబు, రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మొరగుండ్ల లక్ష్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ నాయకులు ఎండీ పాషా, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవి, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు బూర సైదులు తదితరులు పాల్గొన్నారు.

హిందూ, ముస్లింల ఐక్యతకు ‘జైభారత్’ పోరాటం



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

అర్వపల్లి : హిందూ, ముస్లింల ఐక్యత కోసం జైభారత్ సంస్థ పోరాటం చేస్తుందని ఆ సంస్థ జాతీయ ఉపాధ్యక్షుడు గుండు వెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలో జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ ముస్లిం ఐక్యత సమావేశంలో జైభారత్ సంస్థ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 30 వరకు హిందూ, ముస్లింల సమైక్యతా రోజులుగా పాటించాలని కోరారు. హిందూ, ముస్లింల ఐక్యత కోసం తమ జీవితాలను అర్పించిన మహనీయుల బాటలో నడుస్తూ మతోన్మాదాన్ని తరిమివేసి హిందూ, ముస్లింల ఐక్యతను స్థాపించడం కోసం జైభారత్ సంస్థ నిజాయితీగా పనిచేస్తుందన్నారు. అనంతరం సాహిత్య సమర్పనం చేసి శాంతి ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ పోరాట వేదిక జిల్లా అధ్యక్షుడు దడిపల్లి వెంకట్, రిటైర్డ్ ఎంపీడీఓ పెరుమాళ్ల వెంకటయ్య, ఎంసీపీఐ(యూ) డివిజన్ ఇన్‌చార్జ్ ఈదురు వీరపాపయ్య, తెలంగాణ ఉద్యమకారుడు దిర్శనపు కృష్ణమూర్తి, ఓయూ జేఏసీ నాయకుడు నోముల వంశీ, సురేష్, కొమారి మల్లయ్య, శ్రీను, వెంకట్‌రెడ్డి, షాజహాన్, పాష, వెంకన్న, హిందు, ముస్లిం, క్రైస్తవ ప్రతినిధులు పాల్గొన్నారు.

వీరన్న జయంతి సభను విజయవంతం చేయాలి



మారోజు వీరన్న స్థూపం వద్ద జయంతి సభ కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

తుంగతుర్తి: సూర్యాపేటలో ఈనెల 31న జరిగే ఇండియా విప్లవోద్యమ రథసారధి, కుల వర్గ పోరాటాల సిద్ధాంత కర్త ఇండియన్ మావో మారోజు వీరన్న 62వ జయంతి సభను విజయవంతం చేయాలని సీపీయూఎస్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి దైద వెంకన్న కోరారు. ఈమేరకు గురువారం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో వీరన్న స్మారక స్థూపం వద్ద జయంతి సభ కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. వీరన్న విద్యార్థి దశ నుంచే ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారన్నారు. ప్రగతిశీల విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించి, విద్యార్థి ఉద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేశారన్నారు. కార్యక్రమంలో సీపీయూఎస్ఐ జిల్లా కార్యదర్శి మట్టిపెల్లి లింగయ్య, మట్టపెల్లి యాదయ్య, రాజబోయిన రాజేష్, దగ్గుల ఐలయ్య, బాల వెంకట్రాములు, ఎర్ర సత్యం, కొండా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలి



భానుపురి (సూర్యాపేట) : సమావేశంలో మాట్లాడుతున్న పర్వతం శ్రీధర్‌కుమార్



నూతనకల్ : సమావేశంలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ నాయకులు

భానుపురి (సూర్యాపేట) : అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠ ఈనెల 22న నిర్వహించనున్న నేపథ్యంలో ఈనెల 20వతేదీన పట్టణంలో శ్రీ వేదాంత భజన మందిరం నుంచి ప్రారంభమయ్యే శ్రీరామ విజయసంకల్ప శోభాయాత్రలో వేలాది మంది హిందువులు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర జిల్లా సంయోజకుడు పర్వతం శ్రీధర్‌కుమార్ కోరారు. గురువారం స్థానిక భగవద్గీత మందిరంలో శోభాయాత్ర సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగే ఈ శ్రీరామ రథ శోభాయాత్రకు భక్తులు మంగళ హారతులతో, నీళ్లు ఆరపోస్తు స్వాగతం తెలపాలని కోరారు. సమావేశంలో గట్ల సోమయ్య, మొరిశెట్టి రామ్మూర్తి, నాగవెల్లి ప్రభాకర్, ఈగ దయాకర్ గుప్తా, తోట శ్యాంప్రసాద్, గజ్జల వెంకటరెడ్డి, మహేశ్వరం రవిచంద్ర, మాడిశెట్టి విజయకుమార్, అప్పం శ్రీనివాస్, పెండెం చంద్రశేఖర్, బైరు విజయకృష్ణ, పసునూరి దినేష్, గుండా శ్రీధర్ పాల్గొన్నారు.

ఆలయాలను శుద్ధిచేయాలి

నూతనకల్ : అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠాపన సందర్భంగా మండలంలోని అన్ని ఆలయాలను శుద్ధిచేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు కోరారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీశంభులింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈనెల 22న శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా దేవాలయాలతో పాటు ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి పూజల్లో పాల్గొనాలని కోరారు. సమావేశంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు మద్ది సంజీవరెడ్డి, పాపిరెడ్డి, బొల్కా కుమార్, బీమిరెడ్డి నారాయణరెడ్డి, కొత్తపల్లి అనంతరెడ్డి, కప్పల సత్యం, బ్రహ్మాండ్లపల్లి మధు, యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో సాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఆలయంలో అయోధ్య రాముడి అక్షింతలకు గురువారం పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాయి సేవాసంస్థ భక్తులు ఉప్పల రాజేష్, బోనాల నాగేందర్, శర్విరాల రాంబాబు, దిండిగం శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, ఉప్పల రాకేష్, జీడి సందీప్, వేణు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం హిందూ ధర్మకర్తల ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముడి అక్షింతలను పంపిణీ చేశారు. హిందూ ధర్మకర్త పెదూరి తులసి మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈనెల 22న ప్రతిఒక్కరూ తమ ఇళ్లలో 5దీపాలు వెలిగించి పూజలు చేయాలన్నారు. గ్రామాల్లోని రామమందిరాల్లో ఉత్సవాలు, హోమాలు, అన్నదాన కార్యక్రమాలను దాతల సహాయంతో ఏర్పాటు చేసి అందులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో అర్చకులు అనంతరామశాస్త్రీ, వంగూరి రమేష్, ముత్తినేని రమేష్, విక్రమ్, శేఖర్, రాము, శ్రీనివాస్‌రెడ్డి, గంగయ్య, శంకర్, డాక్టర్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లి : తూర్పుతండాలో అక్షింతలు పంపిణీ చేస్తున్న సాయి సేవాసమితి సభ్యులు



మద్దిరాల : మాట్లాడుతున్న హిందూ ధర్మకర్తలు

కేంద్ర పథకాలు ప్రతిఒక్కరికి అందేలా చూడాలి



తుంగతుర్తి : క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ రామచంద్రారెడ్డి తదితరులు

తుంగతుర్తి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామంలో ప్రతిఒక్కరికి అందేలా చూడాలని గానుగుబండ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గానుగుబండలో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లోని ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను అందించడమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యమన్నారు. అనంతరం కేంద్ర పథకాలు ఉజ్వల గ్యాస్, ప్రధాన మంత్రి సురక్ష యోజన, ఫసల్ బీమా యోజన వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బర్పటి కృష్ణ, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

అర్వపల్లి : కేంద్ర ప్రభుత్వ పథకాలపై మండల పరిధిలోని రామన్నగూడెంలో గురువారం వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్యమిత్ర శ్రీరంగం రమేష్, సూపర్‌వైజర్ కిరణ్, వైద్య సిబ్బంది, ఆశకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం



మద్దిరాల : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకుడు చల్ల తేజ



అర్వపల్లి : గెలుపొందిన జట్టుకు షీల్డు, నగదు అందజేస్తున్న వెంకట్‌రెడ్డి

మద్దిరాల : క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చల్ల తేజ అన్నారు. గురువారం మండల పరిధిలోని గోరెంట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. గ్రామంలో ఎలాంటి సమస్య వచ్చినా నేను ఉన్నాని, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త సోమయ్య అనారోగ్యంతో బాధపడుతుండడంతో అతడిని పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి సురేష్‌గౌడ్, ప్రదీప్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు కంఠం, పెద్ద వెంకటేశ్వర్లు, యూత్ నాయకుడు కోడి కుమార్‌యాదవ్, పశుల అశోక్‌యాదవ్, సాయి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామంలో గుండాల లింగయ్య జ్ఞాపకార్థం అతడి కుమారులు మహేష్, సుమన్‌లు ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. ఈ క్రీడల్లో రేపోని గ్రామానికి చెందిన క్రీడాకారులు మొదటి బహుమతి పొందారు. కార్యక్రమంలో అంజి, రవి, కిరణ్, సందీప్, శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురంలో గల్లీ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలుగురోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు గురువారం ముగిశాయి. ఈ సందర్భంగా విజేతలకు షీల్డులు, నగదు బహుమతులను పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ పాలెల్లి సురేష్ బుధవారం రాత్రి అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు వేములకొండ ఉప్పలయ్య, మాజీ ఉపసర్పంచ్ జీడి వీరస్వామి, రత్నం సంతోష్, సీనియర్ నాయకుడు రత్నం లక్ష్మాజీ, ఈదునూరి సంతోష్, ఎల్గంల అవిలయ్య, బాల రాజు, అరుణ్, ఉమేష్, కృపాకర్, సతీష్, రమేష్, మహేష్, నరేష్, జాని, వినీష్, కోటేష్, సంపత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉర్సుకు రావాలని కలెక్టర్, ఎస్పీకి ఆహ్వానం



కలెక్టర్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న దర్గా ముజావర్ జానీబాబా

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లాలో ఈనెల 25నుంచి 28వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్న పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు హాజరుకావాలని గురువారం దర్గా ముజావర్ ఎస్‌డీ. జానీబాబా, కమిటీ సభ్యులు కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్. వెంకట్రావును కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు.

ఎస్పీకి కూడా..

పాలకవీడు మండలంలోని జాన్‌పహాడ్ ఉర్సుకు రావాలని కోరుతూ ముజావర్ జానీబాబా, కమిటీ సభ్యులు ఎస్పీ రాహుల్ హెగ్డేను కలిసి ఆహ్వానపత్రం అందజేశారు.

పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలి

అర్వపల్లి : పెంపుడు కుక్కలకు యజమానులు తప్పనిసరిగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి బి.అర్జున్ అన్నారు. జంతు సంక్షేమ పక్షోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక (ఏఆర్‌వీ) టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది యాదగిరి, యజమానులు శరత్, మునగ లక్ష్మయ్య, శివ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల పరిశీలన

మునగాల : త్వరలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పోలింగ్ కోసం అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు గురువారం కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్, పాఠశాల హెచ్‌ఎంలను వివరాలు అడిగి తెలుసుకున్నారు.